


నవంబరు

1944

సంవత్సర చందా

రు 3-0-0

బెజవాడ

విషయసూచిక

సంవత్సర చందా రు 3-0-0

ప్రకృ

సహజ వైద్య సచిత్ర మాసపత్రిక

సంపుటము 26 బెజవాడ, నవంబరు 1944 సంచిక 11

ప్రణయలీల

ఆంగీరసుడు

కలహకారణములు

10. ఒకరికి తల్లి అంటే చాలా గౌరవం. ఆమె తప్పు చేయదనీ, ఆమె ఎప్పుడూ అబద్ధమాడదనీ, అతని నమ్మిక. ఆమె చేసుకుంటూ ఉండే అలంకరణ విధానమే మానవతులంతా అవలంబించవలసినదీ అనీ కూడా అతనికి పట్టుదల. తాను చేసుకున్న భార్యకూడా తన తల్లివలె కొప్పుపెట్టుకొనవలెను. కాశీపోసి చీర కట్టుకోవలెను. ఆమె తొడుగుకొనుచున్నట్టి రవికలనే తొడుగవలెను. ఆవిడ ఎట్టి ఆభరణములను పెట్టుకొనెనో అట్టివాటినే అలంకరించుకొనవలెను. అని అతను కోరుతూ ఉంటాడు. భార్య ఆ విధంగా ప్రవర్తింపజాలనిచో తిడతాడు, కొట్టుతాడు; ఇట్టి ప్రవర్తనవలన కూడా సంసారంలో తగవులేర్పడతాయి. నిజానికి తన తల్లి యొక్క జీవితంలో తనకు తెలిసినది కొద్దికాలము మాత్రమే. ఆవిడ తన తండ్రిమాటలను విన్నదో! లేదో! ఆవిడ అత్తమామలను ఎంత ఏడిపించిందో, ఆవిడ వయస్సులో అప్పటికి అమలులోనున్న పూర్వాచారాలను ఎన్నిటిని నుల్లంఘించిందో అతని కేం తెలుసు? అందువల్ల తన భార్య తన తల్లినే మేలుబంతిగా గణించి ప్రవర్తించాలని కోరటంలో గూడ కలహకారణాలు ఉన్నవి. అందువల్లనే సంసారంలో సౌఖ్యంకోరేవారలు తన భార్యకూడా కాలానుగుణ్యమైన వేషభాషలను అవలంబించటానికి అనుమతించాలి. లోకంలో ఉండే పడుచువాళ్లంతా ధరించే దుస్తులవంటి దుస్తులనే ధరించకపోతే తన భార్యను లోకులంతా "పెద్దాపేరక్క" అంటారు. అంతేకాకుండా తోటి యువతులతోపాటు అలంకరించుకోటం ప్రతియువతికీ యిష్టంగానే ఉంటుంది. భర్త నిర్బంధమువల్ల తన కిష్టమైన వేషభాషలు అవలంబించేందుకు వాక్కు లేకపోతే ఆమె స్వాతంత్ర్యము కోలుపోయిన వారివలె విచారపడుతుంది. ఆమెలోనుండే స్వేచ్ఛాప్రియత్వము జాగరితమవుతుంది కొంచెం ఇంట్లో చనువు ఏర్పడిన కొద్దీ ఆమె యొక్క ఎదురు తిరుగుతుంది. ఈ తిరుగుబాటు మగవాడు భరించలేను ఇల్లు కల్లోలాలకు నిలయమవుతుంది. అదీకాకుండా వేషభాషలవల్ల శీలం చెడిపోదు. పూర్వాచారంగా దుస్తులు వేసుకున్న వారంతా నూటికి నూరుభాగాలూ శీలవంతులని చెప్పటానికి వీలులేదు. శీలం చెడినవారు తమయందో పూర్వాచారపరాయణులవలె నటించుచున్నా కద్దు. పురుషుడు కోరే శీలం వేషభాషలలో రాదు, పోనూ పోదు. ప్రతి అత్తా తనకోడలు తనవలె ఉండలేదని వేషభాషలయందు నవీనత్వం వదలక పోవటానికి నెపమెన్నుతూ ఉండుట చిరకాలంనుండీ జరుగుచున్నది. ఎవరికాలంలో వారు, మునలివాళ్ళకు పడుచువాళ్ళకు అభిప్రాయాల్లో భేదాలు కన్పించటం కూడా సహజమేను. ఈసంగతి తెలియకయే తల్లి పద్ధతి నవలంబించి సంసారాన్ని నరకప్రాయం చేసుకున్న యువకుల నెందరినో నిత్యం మనం చూస్తూనే ఉంటాం.

11. ఎంతో కాలం నుండీ తన భార్య ఈ విధంగా ఉండాలె, ఈవిధంగా దుస్తులు ధరించాలె, ఈవిధంగా నగలు అలంకరించుకోవాలె, ఈవిధంగా నడవాలె, ఈ విధంగా మాట్లాడవలె, అని చిరకాలం మననం చేసి ఒక స్వప్నసుందరిని సృష్టించుకుంటూ ఉంటాడు. తన భార్య కాపురానికి వచ్చిననాటినుండీ ఆమె ధరించవలసిన దుస్తులతీరూ, పెట్టుకొనవలసిన నగల తీరు [illegible] వలసిన పద్ధతీ, నడవవలసిన తీరు [illegible]. ఆమె అవలంబించకపోతే [illegible]. శిక్షిస్తాడు. అప్పటికీ [illegible] గడుగ్గికి కొట్టుకుంటాడు. కలహిస్తాడు. [illegible] తగవు పెట్టుకుంటున్న పురుషుడికి తన భార్యకుకూడా స్వంత అభిరుచులు ఉంటవని, వాటిని నిరాకరించినప్పుడల్లా ఆమెలో క్రోధం హెచ్చుతూ ఉంటుందనీ తోచనే తోచదు. అందువలననే తన భార్యను తన యిష్టప్రకారం తయారు చేయాలని [illegible] మగవాడు తప్పకుండా [illegible] గాకుండా సంసారాన్ని [illegible] చేసుకుంటాడు.

12. రజస్వలా కాకపూర్వమే జరిగే వివాహాలనాటి అటుంచి, రజస్వలానంతరం వయస్సువచ్చిన యువ



యువకులు ఒకరినొకరు ప్రేమించుకొని వివాహానికి ఒడంబడినపుడు ఆవివాహము వెంటనే జరిగిపోవలయును. అట్లాగాకుండా వివాహ నిశ్చయమయిన తరువాత చిరకాలం వివాహం గాకుండా ఆగిపోయిన యెడల ఆదాంపత్యమునందుగూడ కలహమునకు తావుగలదు. యువతీ యువకులు అన్యోన్యంగా ప్రేమించుకొన్న తరువాత వివాహం కావటానికి కొంత వ్యవధి ఉంటేనే మంచిది — ఒకరినొకరు అర్థం చేసుకునేందుకు వ్యవధి యుంటుంది అని చెప్పేవారుంటారు. అయితే అది సర్వథా నిజంగాదు. ప్రేమగల యువతీ యువకులు ఎక్కువకాలం ఒకరినొకరు అనుభవించకుండా యుండలేరు. వారి కలయిక వారిని సంప్రయోగమునకు త్వరపెడుతూ ఉంటుంది. వివాహం కాక పూర్వం అట్టి సంప్రయోగము తటస్థించినయెడల గర్భధారణం కావచ్చునను భయముంటుంది. వివాహంగాని యువతికి గర్భధారణమైతే లోకం నిందిస్తుందిగదా! గర్భధారణం అవుతుందీ అనే భయంచేత యువతీ యువకులు రాగోదయమయినాగూడా విడిగా యుండటానికి ప్రయత్నించేస్తే నరాల్లో బాధ కలుగుతుంది. ఇట్టిదే ఎడతెగక జరుగుచుండునేని వారికి దాంపత్యము వంటే వైమనస్యం కలుగవచ్చును. తరువాత వివాహమైనాగూడా ఈ వైమనస్యం చిగురుస్తూ ఉంటుంది. అందువల్ల ఆసంసారం దుఃఖభాజనంగా ఉంటుంది. ఇద్దరూ సంప్రయోగం చేసినా గూడా సంసారాల్లో వైమనస్యాలు రావటానికి వీలుంది. గర్భధారణం అయినఎడల ఆ స్త్రీ పురుషుడికి మరింత లోకువ అవుతుంది, దుష్యంత మహారాజంతవాడు గర్భిణితో వున్న తన భార్యనే తాను స్వీకరిస్తే లోకులు తనను విషయలంపటుడనుకుంటారేమోనను భయంతో ఆమెను నిరాకరించినట్లు భారతమువల్ల తెలియుచున్నది. తెల్లవారిలేస్తే అధర్మమునందే ప్రవర్తించే నేటి మానవులతో ఇట్టి సంప్రయోగము కూడనే గూడదని వేరే చెప్పనక్కరలేదు. గర్భధారణం కాకపోయినా అట్టి సంప్రయోగమువలన కూడా వైముఖ్యం ఏర్పడుతుంది. తనకు అంత సులభంగా స్వాధీనమైన యువతి ఆదివరకే ఇంకా కొంతమంది యువకులకు స్వాధీనమై యుండగూడదా? అని పురుషుడు అనుమానిస్తాడు. అప్పుడు గూడ ఆ సంసారం దుఃఖభాజనమే అవుతుంది. కనుకనే "శుభస్య శీఘ్రం" అని పెళ్లి చేయటం మంచిది.

13 కామోద్రేకము గలిగిన పురుషుడు రాగోదయం కాని తన భార్యను త్వరపెడితే ఆమె సంప్రయోగానికి యిష్టపడినపుడు అట్టి సంప్రయోగమునందు అతనికి విసృష్టి అగునప్పటికి ఆమెకు రాగోద్ధతి కలుగుననియూ, అట్టి సంధుత్స్యభావావస్థలో ఆమె ఉంటుందనియూ, భార్యాభర్తలకిద్దరకునూ అట్టి సంప్రయోగము వలన నీరసముగలుగుననియూ, ఆమెకు నాడులలో మిత్తి మీరినబాధ మిగిలిపోవుననియూ, యిట్టి సంప్రయోగములు తరచూగా జరుగుచుండినచో ఆ సంసారము తగవులకు నిలయముగ నుండుననియూ, సుఖసంసారమునందు చదివియున్నారు. కాక, ఆమె సంప్రయోగమును నిరాకరించిన ఎడల అతని దేహమునందు కామబాధ మిగిలిపోయి అతనికి భార్యయందు ద్వేషము పెరిగిపోవుటయును కద్దు. కనుక పురుషుడు ఇంద్రియనిగ్రహమును అభ్యసించి భార్యయందు రాగోదయమైనప్పుడే సంప్రయోగము సలుపవలయును. లేదా దోహదవిశేషములచే ఆమెకుగూడా రాగోదయము కలిగించి సంప్రయోగము చేయవలెను. ఇంగితజ్ఞానము లేక పురుషుడు కామోద్రేకమువలన స్త్రీతో అభిసరించినప్పుడెల్ల అట్టి సంప్రయోగములవలన గూడ సంసారమునందు కలహము లేర్పడునని వేరే చెప్పనక్కరలేదు.

14. చిరకాలము కలిసియున్న దంపతులు అన్యోన్యముగా తమ తమ అభిరుచులను గ్రహింపవచ్చును. లేదా ఒకరికొకరు తెలుపుకొనవచ్చును. పింగళి సూరనార్యుడు "కళాపూర్ణోదయము" నందు కాలీనుడను ఒక పాత్రను సృష్టించినాడు. అతనికి నిరలంకరణమైన సహజసౌందర్యమునందు ప్రీతి కద్దు. అతని భార్య సుగాత్రికి ఆ సంగతి తెలియదు. భర్తను సంతోషపెట్టుటకును, అతని అనుగ్రహము సంపాదించుటకును ఆమె అనేక పాట్లు పడుతుంది. దినదినము క్రొత్త అలంకారములు చేసుకుంటుంది. అతడామెను స్వీకరింపడు. ఒకరోజున తలంటి పోసుకుంటుంది. తోటలోకి పోతుంది. ఆ రోజుననే వర్షము కురుస్తుంది. నిరాలంకృతయైన ఆమెను అతడు స్వీకరించి అనుభవిస్తాడు. తరువాత మళ్లీ యెప్పటి ఆటే. ఆమె అలంకరించుకొంటుంది. ఎంతో సేవ చేస్తుంది. అతని యింగితము తెలియక ఎన్నివిధాలనో పాటుపడుతుంది. ఆమె గ్రహింపజాలదు. అతడు ఇలా ఉన్నది తన అభిరుచి అని తెలుపడు. ఇట్లనే అనేక కుటుంబాలలో ఒకరి అభిరుచి ఒకరికి అర్థముకాక బాధపడుతూ ఉంటారు.

సంసారములో శాంతిని కోరేవారెల్లరును తమ తోటి వారి అభిరుచుల నెఱిగి ప్రవర్తింపవలెను. తనతోటి వారి అభిరుచులను తెలిసికో తెలియకనో విరుద్ధముగా ప్రవర్తించినప్పుడు ఎదుటివారు అశాంతిని కలిగిస్తూ వుంటారు. తన తోటివారు తనకు ప్రసాదింపని యెడల శాంతి యెక్కడనుంచి వస్తుంది?

15 కన్యావరణములో—

కం॥ శ్రీయును కులమును రూపును
ప్రాయము, శుభలక్షణంబు, బాంధవవిద్యా
శ్రీయముగల వరవరుఁగ
న్యాయుతుగాఁ జేయవలయు నధిక ప్రీతిఁ.

ధనము, కులము, రూపము ఇవి కన్యావరుల యందు పోలియుండవలెనని వ్రాసియున్నారు. విరుద్ధముగా ఉండకూడదని వేరుగా చెప్పనక్కర లేదు. ఇందులో నెవరికన్నా ఒకరికి నీమాదు ఎక్కువైతే అహంభావము పెరుగుతుంది.

రెండవవారిలో ఉన్న న్యూనభావాన్ని యిది రెచ్చగొడుతుంది. వంశమర్యాద, శిక్షణ, ఆచారము (etiquette) కలవారికి ఒకరినొకరు పలుకరించుకొనుటకూడా బాగా తెలుస్తుంది. మాట మర్యాద యెరుగనిమగవాడు భార్యమీద కోపము వచ్చినపుడు బూతులు తిట్టుట కూడా చేసెరుగుదును. కనుక దాంపత్యములో సౌఖ్యము కోరేవారు అన్యోన్యము గౌరవించుకొంటూ ఉండాలి, కోపము వచ్చినప్పుడుకూడా తన కెందుకు కోపము వచ్చిందో రెండవవారికి నచ్చచెప్పే సహనముండాలి. ధైర్యముండాలి. తెలివి ఉండాలి. సుఖముగా సంసారము చేయాలంటే యీవిద్యలన్నీ అభ్యసించకుండా యెట్లా తప్పుతుంది?

16. ఒక్కొక్కరికి తాము చాలా గొప్పవాళ్ళమనీ, మంచివాళ్ళమనీ తాముగనుక ఆసంసారమును ఎట్లాగో యీడుకువెళ్లుతున్నామని నమ్మిక ఉంటుంది. అదీకాకుండా తనతోటివారు మంచివారు కాదని, వారిని నోరు మూయించకపోతే, తన మాటసాగదని తగవులాడే వారున్నారు. ఇట్లాంటి తగూలమారివాళ్లు స్త్రీలలోనూ ఉంటారు. పురుషులలోనూ ఉంటారు. ఊరుకొంటే, మరీ రెచ్చిపోతూ ఉంటారు. ఒకసారి చివాట్లు పెట్టేదాకా వారు ఊరుకోరు. ఇట్లాంటి వారితో కూడా సంసారాలు దుఃఖమయమై పోతూ ఉంటాయి. తగవు మొదలు పెట్టినతోడనే చివాట్లు పెట్టినా లాభములేదు. వాళ్లలో తగవులాడాలనే కోరిక అట్లాగనే నిలిచిపోతుంది.

ఈ సంగతి తెలిసే చాలామంది స్త్రీలుగాని, పురుషులుగాని బాగా తగవులాడిన తరువాతనే చివాట్లుపెట్టుట తటస్థపడుతూ ఉంటుంది. ఉరుములు, మెరుపులతో వర్షము కురిసిన తరువాత ఆకాశము నిర్మలముగా ఉన్నట్లు, ఈతగవుల తరువాత సంసారము నిర్మలముగా జరిగిపోతూ ఉంటుంది. అందుచేత నిట్టి తగవులవలన సంసారవిచ్ఛేదము సామాన్యముగా జరుగదు. అయినప్పటికినీ యిట్టి తగవులలో కూడా విషబీజాలు లేకపోలేదు.

17. ఈ క్రింది దుర్గుణాలుంటే ఆ సంసారము ఎప్పటికైనా విచ్ఛేదము కాకతప్పదు. భార్యలోగాని, భర్తలోగాని, యిద్దరిలోగాని, యిందులో అన్నీగాని, కొన్నిగాని దుర్గుణాలున్నప్పుడు ఆ కుటుంబము మొదట తగవులకును, తరువాత అశాంతికిని, నిలయమై ఉంటుంది. సంసారవిచ్ఛేదానికి కూడా దారి తీయకమానదు. 1. సోమరితనము 2. అబద్ధాలాడే స్వభావము 3. దుబారాఖర్చు 4. తన సుఖమే ప్రధానముగా భావించుట 5. తప్పైనా తనమాటే చెల్లాలనే పట్టుదల, సంసారవిచ్ఛేదానికి స్త్రీ పురుషులలో నుండే స్వేచ్ఛాప్రవృత్తి యెంతయేని బలముకలిగి ఉంటుంది. ఒకరిమాట ఒకరు వినేదేమిటి అనేభావము స్త్రీలోగాని, పురుషునిలోగాని కలిగితే రెండవవాడు ఎంత సర్దుకుపోతున్నా, తగవులు వృద్ధి పొందుతునే ఉంటాయి. సర్దుకుపోదాము అని యెవరుకోరుతూ ఉంటారో, వారు నరకయాతన అనుభవించుట తప్ప ఆ సంసారములో సుఖము లేశమైనా ఉండదు. ఒకప్పుడు రెండవవారు కూడా యెదురు తిరిగితేనే రో యాతన సంసారమో సాగుతుంది గాని లేకపోతే అడుగు జరగదు.

18. గృహాన్ని పరిపాలించటానికి పురుషునికి యోగ్యత ఉన్నదని యిదివరకే వ్రాశాము. ఈ రోజున పప్పు ఎంత వండావు. తిరగమూతలో తెలకర్ర యెంత వేశావు. అని మగవాడు ఆడదాన్ని లెక్క అడగటము మొదలుపెడితే అట్టి మగవాని పొదుపరితనము సాగక పోవటమే కాకుండా కుటుంబానికి అతనే దొంగ అవుతాడు. మిగతావాళ్ళందరూ దొరలవుతారు. ఇట్టి సంసారాలు ఎన్నో చూస్తూఉంటాము. అందులోని ఒక సంసారపు కథను వ్రాస్తాను.

అది ఒక మెట్ట ఊరు. బాగా మెట్టపంటలు పండుతాయి. ఆ యింటి యజమాని వ్యాజ్యాలకోరు. ఇంటికి వచ్చినప్పుడల్లా యింటిలో అయ్యే ఖర్చును పరిశీలన

చేస్తూ ఉంటాడు. గంపెడు పిల్లలు గల కుటుంబము. అందులో మైనారిటీ వెళ్లిన కొడుకు లిద్దరున్నారు. వారికి కూడా పిల్లలున్నారు. పండుగ నాడైనా ఇంటిలో పిండివంటచేయనీ డా యజమాని. ఒకరోజున కోర్టులో వారంటు జారీ అయింది. మూడురోజుల దాకా యీ ఊరు రావద్దని చెప్పి పంపారు కొడుకులు. మూడు రోజులూ మూడుపిండివంటలూ చేసుకొని యింటిల్లిపాదీ తిన్నారు. చిల్లర విషయాల్లో యెక్కువ శ్రద్ధ తీసికొనే మగవారికి నిట్టి దుర్గతే సంప్రాప్త మవుతుంది. ఒక సంసారములో పొదుపరితనము జరగాలంటే కూడా స్త్రీ, పురుషులు బాగా సంప్రదించుకొని చిల్లరవిషయాలన్నీ స్త్రీ, పెద్ద విషయాలన్నీ పురుషుడు, స్వతంత్రముగా చేసినప్పుడే ఆ సంసారము బాగా సాగుతుంది. తగవులు రాకుండా ఉంటాయి. ఒకరి మీద ఒకరు నిరంకుశమైన పెత్తనముచేయుట మొదలుపెట్టితే తగవులే వస్తాయి. సంసార విచ్ఛేదమున్నూ జరుగుతూ ఉంటుంది.

19. ఒక ఆసామి ఉన్నాడు. భార్యాభర్త లిద్దరూ చదువుకొన్న వారే. ఆ యింట్లో గోడలనిండా పతివ్రతా ధర్మాలను బోధించు వాక్యాలే వ్రాశాడు. అతని దృష్టిలో సావిత్రి, అనసూయ, సీత, అరుంధతి, దమయంతి మొదలైన మహాపతివ్రతల చరిత్రల మనసులో పెట్టుకొని తన భార్య కూడా తన నట్లా ప్రేమించాలని కోరేవాడు. ఇలాగే చాలామంది పురుషులు కోరుతూ ఉంటారు. అయితే సత్యవంతుడు, అత్రి, రాముడు, వసిష్ఠుడు, మొదలగువారు తమ భార్యల నెట్లా లాలించేవారో తమకక్కరలేదు. ఇట్టిమగవారు కోరేకోరికలు గొంతెమ్మ కోరికలవుతాయి. ఇంత పెద్ద కోరికలు కోరే వారి సంసారముకూడా దుఃఖానికి, స్పర్థలకు హేతువగుతుంది. మహాపతివ్రతలగా పురాణాలలో చెప్పబడిన స్త్రీలకుకూడా హృదయమనేది ఉండేదనిన్నీ, స్వంత కోరికలు ఉండేవనిన్నీ యింతటివారైన భర్తలు ఉచితమైనవారి కోరికలను నెరవేరుస్తూనే ఉండేవారనిన్నీ యెరిగి ఉన్నయెడల సంసారము సుఖవంతముగా ఉంటుందనిన్నీ తెలుసుకొనవలెను.

20. అదివరకు యెంత కష్టపడిఉన్నా భర్త యింటికి వచ్చేటప్పటికి ప్రసన్నముఖంతో ఉంటారు. చికాకుకు కారణమైన యెంత కష్టపుపనిచేస్తూఉండే మగవాడైనా, యింటికి వచ్చేటప్పటికి ఆ చికాకునంతా మరచిపోయి ప్రసన్నముఖంతోనే యింటికి వస్తాడు. అలాంటి సంసారాలలో సహజముగా వైషమ్య కారణాలుండినా సమసిపోతాయి. భర్త యింటికివచ్చేటప్పటికి యెక్కడలేని చికాకు తెచ్చిపెట్టుకొనే స్త్రీలుంటారు. అలాగే కొందరు పురుషులు ఆఫీసులోను, వీధిలోను ఉన్నంతవరకూ చాలా సౌమ్యముగాను, మర్యాదగానూ ఉండి ఇంటికివచ్చేటప్పటికి సీరియస్ అయిపోతారు. లేదా చికాకైనా పడతారు. ఇలాంటి భార్యాభర్తలలో ప్రేమవృద్ధిపొందక కుష్కించి, నశించి పోతుంది. మగవాడు బయటకు వెళ్ళేటప్పుడు స్త్రీ అతనిని చికాకుపెట్టింది ఆఫీసులో అన్నీ తప్పులేచేసి చివాట్లు తింటాడు. అతడే వ్యాపారస్థుడైనాడా యెన్నో బేరాలు పోగొట్టుకొని, యెన్నో బేరాలలో నష్టపడి యింటికి వస్తాడు. ప్రసన్నవదనముతో భార్య ఒక చిరునవ్వు నవ్వి, భర్తను బయటకు పంపిన యెడల ఆ రోజంతా అతనికి జయముగానే ఉంటుంది. ఈస్వల్ప విషయాలు తెలియకనే యెన్నో సంసారములు దుఃఖభాజనముగా ఉంటున్నాయి. ఇంటికి వచ్చేటప్పటికి భార్య ప్రసన్నంగాఉంటే, పగలంతా తానుపడిన కష్టాన్ని మగవాడు మరచిపోతాడు. అలాగే పగలంతా తాను చేసిన బండచాకిరీ అంతా, పురుషుడు ఆడిన ఒక నవ్వు మాటతో స్త్రీ మరచిపోతుంది. అప్పుడా దాంపత్యములో వెన్నెల కాస్తుంది.

21. భార్యాభర్తలకు కొన్ని విషయాల్లో కలయిక కుదరదు. వెంటనే కాదు కూడదు అనుకొంటే తగవులే వస్తాయి. వెంటనే నిర్ణయించుకోకుండా తానప్పటికి అర్థము చేసుకోలేక పోతిననియు, కొంత కాలము అర్థము చేసికొనుటకు ప్రయత్నింతుననియు చెప్పినయెడల అప్పటి కా తగవుసమసిపోవును. కాలము వారి యొక్క భావాన్ని సంధిచము చేస్తుంది. అట్లా కాకుండా ప్రతి కలియని విషయము దగ్గిరా నిర్ధారణ చేసుకోటానికి ప్రయత్నిస్తే ఆ సంసారము కూడా తగవులకు నిలయమవుతుంది. అప్పుడు కావేశికొద్దీ తనకు యిష్టములేని విషయాన్నైనా, ప్రతిపాదించి యెదుటివారిని ఒప్పించాలను అభిలాషకలుగుతుంది, వీరినివారు వారిని వీరూ నిందించుకొనుటలో సంసార విచ్ఛేదానికి మార్గమేర్పడుతూంది. అందువల్లనే యెంతో నేర్పరితనము ఉన్న వారేగాని, సంసారములోవచ్చే చిన్న తగవులను సమాధాయించుకో జాలరు.

22. ప్రతి చిన్నవిషయము దగ్గిరా, తప్పుపట్టి, గొణుగుతూ ఉంటేకూడా ఉపద్రవమైన కోపము వస్తుంది.

ఎంతసహనము తెచ్చుకొన్నా అకోపము అగదు. భార్యా భర్తలలో నే ఒకరికో యిట్టి దుర్గుణమున్న యెడల ఆ సంసారము తగవులకు నిలయమై దుఃఖాక్రాంతమగా ఉంటుంది. ఆ సణుగుణ్ణి భరించేవారు యమయాతన ననుభవిస్తూ ఉంటారు. రెండవవారు నోరు చేసుకొని తలవాచేటట్లు చీవాట్లుపెడితేగాని గొణిగేవారు నోరు మూసుకోరు. ఎప్పటికైనా ఆ కమ్మని చివాట్లు తింటేగాని, గొణిగేవారు నోరుమూసుకోరు. ఈ చివాట్లు పెట్టే మొండితనము రెండవవారు అభ్యాసము చేసుకోంది ఆ సంసారము పూర్తిగా చెడిపోతుంది. ఏదో విధముగా సంసారము ఈడవాలంటే, యీ ప్రకృతి అవసరమవుతుంది.

కనీనికా నిదానము

అధ్యాయము 2.

మృత్తింటి

రోగపదార్థపు మండము : సారాయి మురుగుట

రోగపదార్థము మండముపొంది విరివి చెందుటను సారాయి మురుగుటతో పోల్చవచ్చును. రోగపదార్థము మండము పొందినపుడు రాసాయనిక మార్పులు యెక్కువగా కల్గును. అట్లనే సారాయి మురుగునపుడును రాసాయనిక మార్పులు యెక్కువగా కల్గును. ఈ రెండు ప్రక్రియలలోను వేడి పుట్టును. రోగపదార్థము మండముపొంది విరివి చెందనిచ్చినయెడల దేహమునకు ఉపకారము కలుగును. అపకారము జరుగదు. మండముపొంది విరివిచెందిన బహిర్గతమగుటకు యెట్టి ఆభ్యంతరములను కల్పింపరాదు. సారాయిని కూడా యథాక్రమముగా మురుగనిచ్చినయెడల పొంగి చల్లారును. పొంగి చల్లారిన తరువాత అసలు సరుకు నిలబడును.

రోగపదార్థము మండము పొందకుండాను, సారాయి మురుగకుండాను మందులతో అణచిపెట్టిన యెడల అపకారము జరుగును,

సారాయిలోని వస్తువులు	రోగము కల్గుటకు ఉపయోగపడు వస్తువులు
(1) నీరు	(1) సజీవమైన రక్తము
(2) పంచదార	(2) రక్తములోని అన్యపదార్థము
(3) కల్లుమడ్డి	(3) రక్తములోని సూక్ష్మజీవులు, శిలీంధ్రములు

అలోపతివారు సూక్ష్మజీవులవలననే రోగము వచ్చుచున్నదని వాదిస్తారు. సూక్ష్మజీవులవలన రోగములు వచ్చుచున్నవి గాన రోగముల రూపుమాపవలెనంటే సూక్ష్మజీవుల నాశనము చేయవలెనంటారు. వారి తెలివితేటలను వీటిని (యీ సూక్ష్మజీవులను) నాశనముచేయుటకే వినియోగిస్తారు. టీకాలు, మందులు యీ పనిని పూర్తిచేయునంటారు,

తరువాతి పుటలు చదివిన మా చదువరులే రోగపదార్థమువలన రోగము వచ్చునదీ, సూక్ష్మజీవులవలన రోగము వచ్చునదీ చెప్పగలరు. ఈ సూక్ష్మజీవుల నాశనముచేయుటే ప్రధానముగా భావించి అలోపతివైద్యము వారు కట్టిన మందు మేడలన్నియు గాలిమేడ అగును.

పోలిక

మురుగుట	మండము పొందుట
కల్లు మడ్డి పంచదార నీళ్ళలోనే పులియును. పంచదారలేని నీటిలో కల్లుమడ్డి పులియదు.	రోగపదార్థములో మైక్రోబియాలు పుట్టును, ఈ మైక్రోబియాలు పెరిగి సూక్ష్మజీవులగును. రక్తములో మలినములు లేక ధాతుశక్తి బాగాఉన్నయెడల సూక్ష్మజీవులు వృద్ధి పొందవు,

మొదటి దశ

నీరు, పంచదార

పిత్తాగ్రిజితమైనట్టిన్ని స్ఫారిజితమైనట్టిన్ని రోగపదార్థముతో నిండిన దేహము.

రెండవ దశ

పంచదారనీళ్ళలో మాంసకృత్తు లేనిది కల్లుమడ్డి పులియదు. పంచదారలోని మాంసకృత్తుమీద ఆధారపడి కల్లుమడ్డి పంచదారనీటిని సారాయిగాను, బొగ్గుపులుసుగాలి గాను మార్చును. పంచదార ఘటికలు విశ్లేషము పొందునపుడు వేడి పుట్టును. పంచదార నీటి ఉష్ణధర్మము పెరుగును. బొగ్గుపులుసుగాలియు, పంచదార ఘటికలు విశ్లేషమును పొందుటలో కల్లు రాసాయనిక మురుగు పైకి తేలును. పంచదార సారాయిగా మారుటకును జీర్ణక్రియకును సామ్యముగలదు. పంచదార నీటిలో కల్లుమడ్డివేసి అట్లనే మురుగనిచ్చిన యెడల సారాయి తయారగును. పంచదార నీటి ఉష్ణధర్మము మాత్రము పెరుగకుండా చూడవలెను. ఉష్ణధర్మము తరువాత తగ్గును. (క్రిమిపి) పంచదార నీటిలో కల్లుమడ్డి మురిగిన ఫలితముగా సారాయి తయారగుచున్నది.

పంచదార నీటిలో కల్లు మడ్డి మురిగిన ఫలితముగా వచ్చిన సారాయిరో యింకనూ సారాయి పుట్టకుండా ఆపిచేయుచున్నది.

మైక్రోబియాకు రోగపదార్థమే ఆహారము. ఈరోగపదార్థమును తినిన మైక్రోబియాలే సూక్ష్మజీవులగును. ఈసూక్ష్మజీవులేరోగపదార్థమునువిశ్లేషమునుపొందచేసి దేహములోని నాల్గుబహిష్కార్యావయవముల ద్వారా బయటకు పోవుటకు వీలుగా నుండునట్లు రోగపదార్థమును విడగొట్టును. మండముపొందిన రోగపదార్థము విరివిపొందును. విరివిపొంది విశ్లేషమగును.(విడిపోవును) విరివిపొంది విశ్లేషమగునపుడు మంటలు పుట్టును. ఈ మంటలే జ్వరము (పంచదారఘటికలు విశ్లేషము పొందునపుడు వేడిపుట్టునని లోగడ చదివినాము) రోగపదార్థము బహిర్గతమగునపుడు మంటలు పుట్టును, జ్వరము వచ్చును. జ్వరమును, మంటలను అణచిపెట్టకుండా యథాక్రమముగా పోనిచ్చినయెడల రోగపదార్థమంతా బయటకు పోవును.

రోగపదార్థము బయటకు పోవుటతో దేహము శుద్ధి అగును. కటిలింగస్నానముల వలనను, ఉపవాసము వలనను, రోగపదార్థము బయటకు పోవుటకు ప్రకృతికి సాయము చేయవచ్చును. రోగపదార్థములో పుట్టిన రోగపదార్థము పెరుగకుండా ఆపి వేయును.

పైనచెప్పిన దానిని బట్టి తరుణరోగములు దేహమునకు హానిచేయవనియు రోగపదార్థమును బైటకు పంపుటకు ప్రకృతికి యీ తరుణరోగములు సాయము చేయుననియు మా చదువరులు తెలిసికొనగలరు. రోగపదార్థములో పుట్టిన సూక్ష్మజీవులవలననే రోగపదార్థము యొక్క ఉద్ధృతము ఆపివేయబడును.

తరుణరోగములు కలిగినపుడు కనీనికలో తెల్లగీతలు కనుపడును. ఎట్టి అభ్యంతరములు కల్పింపక యీ రోగములకు మూలమైన రోగపదార్థమును నాల్గు బహిష్కార్యావయవముల ద్వారా బయటకు పోనిచ్చిన యెడల కనీనికలోని తెల్లగీతలు లోపించును. కనీనికను మామూలుగానుండు తెలుపులను రంగుగాని, తెలగోధుమరంగుగాని తిరిగివచ్చును. రోగము యొక్క రెండవ దశలో కనీనికలో కనుపడు గుర్తులు 14 వ బొమ్మలో 2 వ భాగములో చూడగలరు.

మూడవ దశ - కాలిక దశ

పంచదార నీటిలో వేసిన కల్లుమడ్డి పులియకుండా మందులువేయవచ్చును. ఈ మందులవలన కణములలోని జీవము లోపించును. వాటిలోని చలనము స్తంభించిపోవును. కల్లుమడ్డి కణములలోని జీవము పోవును.

తరుణరోగములను రెండవదశలో అణచివేయుట, కఫనివారిణులు జ్వరనివారిణులు, స్వేదకారులు మొదలగునవన్నియు నీ పనిని పూర్తిచేయును.

ప్రొఫెసరు బిఛాంపు ఫ్రెంచిదేశపు శాస్త్రజ్ఞుడు. మందులు వాడుటవలన పంచదార నీళ్ళలో కల్లుమడ్డిజీవులు వృద్ధిపొందలేదనియు, చచ్చిపోయినవనియు సోదాహరణముగా చూపించినాడు. బయటనుండి గాలీ, వెలుతురులు లోనికి జొరకుండా యేర్పాటుచేసి యీ పరిశోధనల జరిపెను.

ఇందుకు వాడిన మందులు రోగపదార్థములోని సూక్ష్మజీవుల చలనమును స్తంభించి వేయును. కావున సూక్ష్మజీవులు చచ్చిపోవును. సూక్ష్మజీవులలోని మురుగుతో మందులలోని విషములు తోడగును. ఈ రెండు కలియుట వలన వీటిలో నుండి మరొక విషము తయారగును. తరుణరోగముల మందులతో అణచివేయుట వలన కాలికరోగములు పుట్టుచున్నవి.

నాలుగవ దశ

ఈ దశలో అంతరవయవములోని పదార్థమే లోపించును.

పంచదార నీటిలో కల్లుమడ్డి వేసిన మురుగును. ఈ మురుగు వృద్ధికాకుండా మందులు వేయవచ్చును. ఇట్లు అణచివేయబడిన కల్లుమడ్డికిని, పంచదార నీటికిని గాలి తగిలిన యెడల ఆ నీటిలో సూక్ష్మజీవులు పుట్టును.

ఈ సూక్ష్మజీవులను మళ్ళీ మందులతో అణచివేసిన యెడల సారాయి తయారు కాదు. ఒకవేళ తయారైనను విషతుల్యముగా నుండును.

రోగము మూడవదశను పొందునప్పటికే కాలిక స్వరూపమును పొందును. కాలిక స్వరూపమును పొందిన తరువాత రోగపదార్థమును అప్పుడప్పుడు బయటకు నెట్టుటకు ప్రయత్నము చేయుచుండును.


అప్పుడప్పుడు వచ్చు జ్వరము మంటలు యిట్లా బయటకు వచ్చినవే. బయటకు వచ్చినవని తెలియగానే మందులతో అణచిపెట్టుతారు. మందులతో గాక ప్రోక్షే శస్త్రముల నుపయోగిస్తారు. ఇకను స్వాస్థ్య [illegible] మాలు కలుగవు. ఈ విధముగా అణచివేయబడుటచే రోగపదార్థమును వెలువరించు శక్తి ప్రకృతికి లేకుండా పోవును. రోగపదార్థము పెచ్చు పెరిగిపోవుట చేతను, నిలవయుండుటచేతను పులిసి అంతరవయవముల తినివేయును. తూట్లుపడును. రోగపదార్థము [illegible] నిలిచిపోయి, పులిసిన ఊపిరితిత్తులలోని చిన్ని గోళముల తినివేయును తూట్లుపడును. అప్పుడు శ్వాసకోశ క్షయరోగము వచ్చినదందురు. మూత్రపిండాల దగ్గర రోగపదార్థము చేరి నిలవయుండుటవలన ఆ అవయవములు గాని, భాగములు గాని తినివేయును. వాటికి సంబంధించిన జబ్బులు వచ్చినవందురు. పక్షవాతము, కాళ్ళు చేతులూ లాగికొనిపోవుట, పాండువు, క్షీణవాతము, అతిమూత్రము మొదలగునవన్నీ యిట్లావచ్చినవే.

కాలికరోగము

తరుణరోగములను కాలికరోగములు నెట్లు కలిగెడి గజ్జి, చీము మొదలగు చర్మవ్యాధులను మందులతో అణచిపెట్టుటవలన క్షయరోగము యెట్లు వచ్చినది ప్రకృతి వైద్యమునుచేసి యెట్లు ఆరోగ్యమును పొంది

నదీ తెలుపుటకు ఒక పెద్దమనిషి కథను చెప్తాను. ఇది ప్రత్యక్షముగా జరిగిన కథ గాని ఇందులో యేమియు అతిశయోక్తులు లేవు.

పుట్టినప్పుడు యీ పెద్దమనిషి కనీనికలు మూడురు నీలపు



ఊదారంగు కలిసినట్లుగా ఉన్నవి. ఈ సంగతిని బట్టి యీ శిశువు తల్లిదండ్రులు ఆరోగ్యవంతులు కారని వెంటనే తెలిసికొనగలము. వంశానుగతముగా వచ్చు రోగపరిణతలు యీ శిశువులో యెక్కువగా గలవు. ఈ రోగపరిణతను బయటకు నెట్టుటకు ప్రకృతి ప్రయత్నము చేసినది. గజ్జి, తీట, చీడ మొదలగు చర్మవ్యాధులు బయలుదేరినవి. చర్మరోగముల ద్వారా బయటకు వచ్చిన రోగపదార్థమును అణచివేయుటకు, తల్లిదండ్రులు వైద్యుని సహాయముతో రసము, గంధకములతో తయారుచేసిన మందులు రాచినారు.

సూక్ష్మజీవులు బయటకు కనపడకుండా అణచిపెట్టినారు బయటకు కనపడకుండా అణచివేసినారేగాని అసలు రోగము మాత్రము అట్లనే నిలచి ఉన్నది. బయటకువచ్చు తోవలను మాత్రము మూసినారు తల్లిదండ్రులు ఆ శిశువు కనీనికను చూచినట్లయితే కనీనికలోని రెండవ ఆవరణ వెనుకటికన్న నల్లపడుటను గుర్తించెడివారు. కనీనిక మొత్తపురంగు నల్లపడినదని తెలుసుకొనెడివారు.

తన ప్రయత్నమునకు అవరోధము కలిగినను ప్రకృతి తన పోరాటమును మానలేదు. ఒకదోవ కట్టుపడగానే మరొకతోవకై ప్రయత్నము చేయుచుండెను. కాలేయము, మూత్రపిండములు, జీర్ణాశయము, ప్రేగులు యీపనిని మొదలుపెట్టినవి. ఎట్లాగంటే కడుపుబ్బరము వెక్కులు, కడుపునొప్పి, మలబద్ధకము అప్పుడప్పుడు అతిసారము వచ్చుచుండెడివి. నులిపురుగు కూడా పడుచుండెడిది.

రోగములో బాధపడు పిల్లవానిని చూచి చుట్టుప్రక్కల వారంతా యెవరికితోచిన మందును వారు చెప్పుచుండెడివారు. తల్లిదండ్రులు యీ మందులన్నిటిని రాచినారు రోగము కనుపడినదే తడవుగా మందులతో పోటాడినారు. ఈపిల్లవాని కనీనికలను చూచినట్లయితే జీర్ణాశయమును, ప్రేగులను తెలుపు ప్రతినిధి భాగములలో నల్లగీతలు కనుపడెడివి. అంతరవయవములు లోపించుట అప్పుడే గ్రహించెడివారు. మందులగుర్తులు కనీనికలో వివరముగా కనుపడెడివి. కనీనికలోని మూడవ ఆవరణలో తెల్లటి ఉంగరములు కనుపడెడివి. నాడీమండలము కంపించినట్లు తెలుసుకొనవలసినది.

రోగపదార్థము పెరిగి ఘోరములు పెరుగుచున్నకొలదినీ, రోగపదార్థమును బయటకు నెట్టుటకు ప్రకృతి తరచుగా ప్రయత్నించుచుండెడిది. జలుబుచేయుచుండెడిది. గజ్జి లేచుచుండెడిది. పిల్లవాడు బడికిపోవుచుండెడివాడు గావున మిగిలిన పిల్లలనుండి మరికి అంటుచున్నదని తల్లి గోల చేయుచుండెడిది. గవదబిళ్లలు, మాంస సంతానిక, గజ్జి, చీడ మొదలగునవన్ని వచ్చుచుండెడివి. చిట్టచివరకు మశూచికము వచ్చినది. మామూలు మందులతోనే దీనినీ అణచివేసినారు.

పిల్లవానికి యుక్తవయస్సు వచ్చినది, మూడు, మూడు రోజులకు జబ్బులు వచ్చుచుండుటచేత జీవితములోని మాధుర్యమును గ్రహించలేక పోయినాడు. జీవితము మీద అసహ్యము రోవగింపు కల్గినది.

మందు వైద్యమువారు వాడు ఖనిజములన్నియు యీ రోగికనీనికలో గలవు. పాషాణము, పాదరసము క్వయినా, అయోడిన్‌లు వాటికి అనురాగమున్నచోట్ల (అవయవములలో) చేరినట్లు ప్రతినిధి భాగములలో కనబడిన ఆకారంగులవలన తెలుసుకొన్నాము. ఈ ఖనిజములు ఆయా అవయవములలో చేరుటచేత జీర్ణక్రియయు, బహిష్కరణ క్రియయు క్రమముగా జరుగుటలేదు. మలినములు బయటకుపోవుటలేదు. లోపలనే నిలిచిపోవుచున్నది. మూత్రపిండములు, ప్రేగులు స్వధర్మమును నిర్వర్తించుటలేదు. రెండు మార్గాలు చచ్చుపడినాయి గాన శ్వాసాశయములు యీ పనిని పూర్తిచేయవలసి వచ్చినది. అందువలన రెండుమూడు రోజులకు జలుబుచేయుచూ వచ్చినది. దగ్గు జ్వరము వెంటబడి కాలికమగుచున్నవని భయపడి పేరు పడిన ఘనవైద్యుని వద్దకు పోయినాడు. వీరిద్దరికిని యీ క్రింది సంభాషణ జరిగినది.

డా॥ ఏమండీ ఖులాసాగా ఉన్నారా?

పె—ఏమి ఖులాసాండీ రాత్రిళ్లు నిద్రపట్టటల్లా, దగ్గుతో ఊపిరి ఆడుటలేదు. దగ్గుతగ్గే మందిద్దురు.

డా—ఆదెంతపని ఇదిగో తీసికోండి క్వైనా, గంధకములతో తయారుచేసిన మందు. జ్వరము మూడు పూటలతో పోతుంది. పడుకోబోవునపుడు యీ నల్లమందు మాత్రలు రెండు సేవించండి. దగ్గునామరూపములు లేకుండా పోతుంది. రెండు మూడు రోజుల్లో వచ్చి యెట్లాఉన్నదీ చెప్పండి.

నాలుగు వారాలపాటు గడచింది. పెద్దమనిషి మళ్లీ

పె—మీ మందు అద్భుతముగా పనిచేసింది. రెండు పూటలలోనే జ్వరము పోయింది. దగ్గుకూడా పోయి

నట్టే. బాగా నీరసముగా నున్నది. తలనొప్పి విపరీతముగా నున్నది. వెన్నులోని నొప్పులకు అంతూ, పొంతూ లేదు. వారమునకు ఒక తడవే విరేచనమగును. (ఇవన్నీ క్వినైను, నల్లమందు వాడుటవలన కలిగిన తరువాతి ఫలితములు)

డా—అట్లాగా ఈ మందుతో (పాషాణము, ఇనుము) నీ బాధలన్నీ పోతాయి. ఈ టానిక్కుతో ఆకలి పుట్టుతుంది. పైనగా, మందు చూడకుండా తినెయ్యి. మాంసము, కోడిగుడ్లు, యిష్టమొచ్చినట్లు వాడు. బ్రాందీ, సారాయిలు నిన్నేమీ కష్టపెట్టవు.

పె—ఇవన్నీ చెప్పారుగాని మలబద్ధకము మాటేమిటి?

డా. అన్నట్టు మరచిపోయినా. భోజనము అయిన తదుపరి ఈ మాత్రలను సేవించండి. వీటితో మలబద్ధకము మటుమాయమవాలి.

నెలరోజులు గడచిన తరువాత పెద్దమనిషి మళ్ళీ తయారయ్యాడు

పె—మీరు చెప్పినవన్నీ సరిగ్గా జరిగినాయి. విచిత్రమేమంటే నామరూపాలు లేకుండాపోయిన దగ్గు తలెత్తింది. ఎంత తిన్నా బలమేమీ ఉండదు. నీరసము ఎక్కువగుచున్నది. మాత్రలు వేసిన రెండు మూడు రోజులవరకు విరోచనము బాగా అయింది. తరువాత వెనుకటికన్న మరీఅధ్వాన్నమయింది, గుండెల్లో బరువు అధికమయింది.

డా—నిజమే. మోతాదు చాల్లేదు. కొంచెము పెద్ద మోతాదు ఇవ్వాలి. దానితోగాని (బాధలు) నామరూపాలు లేకుండా పోవు. పడుకోబోవునపుడు ఈ మాత్రలు (పాదరసముతో తయారు చేయబడిన) సేవించండి. ఎంతతింటే అంతబలము వస్తుంది. కాఫీ, టీ, బ్రాందీలను తరచుగావాడండి. మీ హృదయము బలహీనముగా నున్నది. ఈమందును (నల్లమందు) వాడండి. నాడి దృఢముగా కొట్టుకొంటుంది. శ్లేష్మము తెగిపడుతుంది. ఈ పొడిని నీళ్ళతో కలిపి త్రాగండి.

ఇట్లా గంటకొక మందుచొప్పున వాడటం మొదలు పెట్టాడు. తింటానికి అంతూపొంతూ లేదు. దబ్బెత్తు సత్తువకూడా లేదు. డాక్టరేమో మందు బాగా పని చేస్తున్న దంటాడు. రోగికేమీ గుణమగుపించటల్లా, మందుల మోతాదులు పెరిగి పోతున్నాయి. దానితో పాటు డాక్టరుఫీజులు పెరుగుచున్నాయి.

డాక్టరు తన తత్వాన్ని బాగా గ్రహించాడు. మరొక డాక్టరు దగ్గరకువెళ్ళితే తన దేహతత్వము గ్రహించటానికే రెండు సంవత్సరాలు పట్టుతుంది. రెండు సంవత్సరాలు గడచిన తరువాతగదా రోగము నయమగుట. ఇది రోగి లోని ఆలోచన. ఇకను డాక్టరుగారి సంగతి తెలుసుకొందాము. ఆయనకు విసుగు పుట్టింది. కనబడినపుడల్లా ఒకటే పోరు. అంతూపొంతూ ఉండదు. ఒకరోజుకూడా కులాసాగా ఉన్నట్లు చెప్పడు. వాని బాధ వదలించుకొను టెట్లాగా అని ఆలోచించాడు. చివరకు ఒక మార్గముతోచింది. ఒక స్పెషలిస్టు దగ్గరకు పొమ్మన్నాడు, పోయినంత మాత్రానే నీ రోగము కుదురు నన్నాడు.

ఆస్పెషలిస్టు కళ్ళే, మూత్రముపరీక్ష చేసి క్షయరోగ బీజములున్నా యన్నాడు. వాటినిచంపుటకు మందులు వాడుట మొదలుపెట్టాడు. ఏమీ గుణము కనిపించలా.

మందులతో విసిగి వేసారిపోయినాడు. మాంసమూ, కోడిగుడ్లు మితిమీరి తిన్నా ఉపయోగ ముండటల్లా: చావకుండా బ్రతకకుండా మొండి సీనుగలాగున్నాడు మన పెద్దమనిషి.

ఆస్పెషలిస్టుకుకూడా మన పెద్దమనిషితో విసుగెత్తింది. ఒక రోజూ రోగము వదలదు, ఈరోగితో బాధను వదలించుకోటానికి Ol. Paso కు (క్షయరోగ శానిటోరియమ్ ఇచ్చుటకు భాగ్యవంతులు పోగలరు) పొమ్మన్నాడు. ఈరోగి కుటుంబ అర్థికపరిసితు లెట్లా ఉన్నాయో విచారించుకొందాము. డాక్టర్లఫీజులతోను, మందులుకొనుటతోనూ, ఇల్లంతాగుల్లయింది. డబ్బుఖాళీ అయింది. ఈ మందుల సేవించుటలో వాటివల్ల కలిగిన ప్రతిక్రియల వలన ఒళ్ళంతా గుల్లయింది. దోవా, తెన్నూ లేక ప్రకృతి వంకకు చూచాడు. దయామయి యగు ప్రకృతి ఆహ్వానించినది. తన రోగస్వభావమును గూర్చి తెలిసికొనుటకు మా ఆరోగ్యసదనమునకు వచ్చాడు. ఆ పెద్దమనిషికిని, నాకును ఈ క్రింది సంభాషణ జరిగింది.

పెద్దమనిషి—అయ్యా, నన్ను పరీక్ష చేయండి.

డాక్టరుగారు—అట్లాగే.

పె—చాలాకాలము నుండి ఖాయిలా పడ్డాను. అంతరవయవాలలో ఏది లోపించినదో చెప్పండి.

డా—తప్పకుండా చెప్తాను. (శరీరములో కలిగిన అజీర్తివిరోచనముల దానికి వాడిన మందుల దగ్గర

నుండి యిప్పుడున్న గొంతులోని నొప్పివరకూ అన్నీ వరుసగా చెప్పాను.)

పె—ఈ సంగతంతా మీ కెట్లా తెలిసింది? మీదగ్గర కనుకట్టు విద్య ఉన్నట్లున్నది, లేకపోతే యివన్నీ యెట్లా చెపుతారు?

డా—నేనేమీ గోడీ మనిషిని కాను.

పె—కాకపోతే మీకెట్లా తెలిసింది?

డా—మీ కన్నే చెప్పింది.

పె—ఇందులో యేదో విచిత్రమున్నది.

డా—నేనే కాదు, ఈ అద్దములో చూస్తే మీకే తెలుస్తుంది.

పె—మీరు చెప్పినవన్నీ తూ, చా, లు తప్పకుండా సరిపోయినాయి. రోగాన్ని చెప్పారుగాని రోగ మెట్లాపోతుంది. అసలు నయమగుతుందా?

డా—తప్పకుండా నయమగుతుంది, నే చెప్పినట్లు చేయాలి.

పె—చెప్పండి చేస్తాను.

డా—ప్రకృతి సూత్రములకు అనుగుణముగా జీవించాలి.

పె—యెంత కాలము?

డా—సంవత్సరమువరకూ

పె—అమ్మో

డా—గాభరా పడకు ఆరువారాలలో జీర్ణాశయములో మార్పు కనబడుతుంది. విరోచనము సాఫీగా అవుతుంది. భేదిమందులతో పనిలేదు. తత్వము దృఢపడిన తరువాత పాతరోగాలు బయటపడుతాయి రోగపదార్థమంతా వెళ్లిపోతుంది.

పె—(భయపడి, బుర్రగోక్కుంటూ) అవసరమైనపని ఉన్నది. వెళ్లాలి. మళ్లీవస్తాను.

డా—(గాభరా పడ్డాడు. బెదరకొట్టకూడదు) పాత రోగాలు వచ్చి రోగపదార్థము వెళ్లిపోవుటతో ఆరోగ్యము చేకూరుతుంది. రోగపదార్థమును బయటకు పోనియ్యకపోతే ముందటికే మోసమువస్తుంది.

పె—అయితే రేపటినుండే ప్రకృతి వైద్యము చేస్తాను.

డా—కాఫీ, టీల అలవాటున్నదా? మాంసము కోడి గుడ్లు [illegible] గా?

పె—

డా—[illegible]దాన్నటినీ మానాలి. రోగపదార్థము తగ్గిపోవాలంటే యీ దురలవాట్లనన్నిటినీ మానాలి.

పె—అట్లాగే

డా—ఉదయము పదినిముషములపాటు కటిస్నానము సాయంకాలము 8 నిముషములపాటు లింగస్నానము చేయాలి. ఫలములనే తినాలి.

రెండు నెలలు గడచినవి. రోగము తిరుగుముఖమైనది

పె—నా రోగమునయమైంది. నాకేనులో పాతరోగాలేమీ బయటపడవు. నేనింటికి పోవచ్చునను కుంటాను.

డా—ఇంకా రెండు నెలలపాటుండు ఏమిజరుగుతుందో చూతము. ఒక వారము రోజులు గడచిన తరువాత పెద్దమనిషి మళ్లీ తయారయ్యాడు.

పె—డాక్టరుగారూ జలుబుచేసింది. బహుశః నిన్న మీ నౌకరు, చాలా చన్నీళ్లు పోశారు. నేను వద్దంటూనే ఉన్నాను. కానీ నా మాట వింటేగా, అది గాక మరొకటి కూడా ఉన్నది. మీరు తినమని చెప్పిన కాయలు, పండ్లు నాకు సరిపడినట్లులేదు. వాళ్లూ, వాళ్లూ చెప్పినట్లు నా రోగానికి తొట్టిస్నానము పనికిరాదేమో ననుకొంటున్నాను. ఈ తిండి అసలే సరిపడటల్లా.

డా—(బెదరిపోయినాడు సరిచేయాలి) ఆహా! ఏమి విచిత్రమైన స్వాస్థ్యసంకటము తయారులో ఉంది. అంతటితో ఆరోగ్యము తిరిగి కల్గుతుంది. తరువాత వచ్చే ఆరోగ్యమే శాశ్వతముగా ఉంటుంది. మీరు చాలా గట్టిగా చేస్తున్నారు కాబట్టి యీ పెండ్లి రోగము యింత త్వరగా నయమైంది. లేకపోతేనా రోమపడేదో.

పె—(ఆశ్చర్యపడి) అట్లాగా! ఈ రెండు వారాలు చాలా గట్టిగా చేస్తాను. రోగమంతా పోతుందిగా!

డా—ఇంకా అనుమానమా!

రోగపదార్థము వదలిపోతుంది. మునుపటికన్న చాలా ఆరోగ్యముగా ఉన్నాడు.

అప్పుడు అతనికళ్లు చూచితిని.

డా—రోగపదార్థము చాలా భాగము వదలిపోయింది. ఇంకా కొన్ని ఉన్నవి. రోగము తిరుగుముఖము పట్టగానే నయమైందని భ్రమపడకు.

నేను చెప్పిన తరువాత రెండు వారాలు గడచినవోలేదో యీ పెద్దమనిషికి న్యూమోనియా జ్వరము వచ్చింది.

ఈ జ్వరము వచ్చేటప్పటికి అతని స్నేహితులందరు ఆశలు వదలుకొన్నారు. చావు తప్పదన్నారు.

మామూలు శీత లోపచారములతో న్యూమోనియా రెండు వారాలపాటుండి పోయింది. మునుపటికన్న ఆరో-

గ్యము అధికమైంది. ఉత్సాహము, చలాకీ యెక్కువైనాయి. ఈ కథ జరిగి మూడు సంవత్సరాలైంది. భార్యతో సుఖముగా యేలూరులో ఉన్నాడు

సారాంశమేమంటే

(1) కంటిని చూచి చెప్పిన విషయము లన్నియు తూ, చాలు తప్పకుండా సరిపోయినాయి. (2) కనీనికలోని మందులరంగుల చూచి చెప్పిన లక్షణములన్నియు దేహములోని రోగలక్షణములకు సరిపోయినాయి.

(3) స్వాస్థ్యసంకటములు అనుకొన్నవి అనుకొన్నట్లుగా వచ్చినాయి.

(4) స్వాస్థ్య సంకటములు వచ్చిపోవుటతో కనీనికలోని మందుల రంగులు లోపించినాయి.

ఇటువంటి సాదృశ్యములు వందలకొలదీ కేసులలో చూచుచుండెడి వారము. కనీనికలోని లక్షణములకును దేహలక్షణములకును సరిపోయెడివి. ఒక్క కేసులో కూడా బీకుపోయెడిది కాదు, దీనివలన మనము తెలుసుకొనినదేమంటే దేహమునకు విజాతీయమైన పదార్థము అన్ని వాటి మందులన్న అనురాగమున్నచోట్ల చేరును. ఫలాని అవయవములో చేరినట్లు కనీనికలోని ప్రతినిధి భాగములోని రంగువలన తెలిసికొనగలము. భూమి నుండి త్రవ్విన లోహములు దేహమునకు విజాతీయములు. దేహములోని రక్తముతో యీ ఖనిజములు సారూప్యమును పొందవు. కలిసిపోవు. అందువలన కొన్ని అవయవములలో చేరుకొనును. పండ్లలోని కూరలలోని సేంద్రియ లోహములు లవణములు దేహములోని రక్తముతో కలిసిపోవును. అందువలన కూరలను, పండ్లను యెక్కువగా తినినప్పటికిని దేహములోని అంతరవయవములలో చేరుకొనవు. ఇనుము, గంధకము, సున్నము, సోడియము, భాస్వరము, మెగ్నీషియము, మాంగనీసులు ప్రధానముగా ఉన్న పండ్లను కూరలను యెక్కువగా తినినప్పటికిని కనీనికలో కనబడవు. భూమినుండి త్రవ్విన యినుము, గంధకము, సున్నము, సోడియము, భాస్వరము, మెగ్నీషియము, మాంగనీసుతో తయారుచేసిన మందులను యెంత కొలది మోతాదులతో సేవించినప్పటికిని రక్తముతో సారూప్యమును పొందవు. అన్నగా కలియవు. రక్తముతో కలియక పోవుటవలన అంతరవయవము లలో చేరుకొనును. (ఏ లోహమునకు యే అవయవమునకు అనురాగము కలదీ తరువాతి అధ్యాయములలో తెలుసుకొందాము.) ఆ అవయవముల తెలుపు కనీనికా ప్రతినిధి భాగములలో మందుల రంగులు కనుపడును.

ఖనిజములు యెందువలన అంతరవయవములలో చేరుకొనును? అవి (మందులుగా) మానవులకు ఉపయోగింపబడుటకు సృష్టింపబడిన యెడల అంతరవయవములలో చేరుకొని కనీనికా ప్రతినిధిభాగములలో ఆ యా మందుల రంగులు కనబడ నవసరము లేదు. సృష్టి క్రమమును గూర్చి విచారించినచో ఖనిజములు మానవులు (మందులుగా) సేవించుటకు సృష్టింపబడినట్లు లేదు.

భూమిలోనుండి పుట్టిన యీ సంపద నంతను నాల్గు తరగతులుగా విభజింపవచ్చును. (1) ఖనిజములు (2) వృక్షసంపద (3) జంతువులు (4) మానవులు ఈ నాల్గు రకముల సంపదలోని పదార్థమంతయూ అణువుల సమూహమే. ఈ అణువుల స్వభావము, గమనము, తరగతుల వారీగా నుండును. తరగతులవారీగా యీ అణువులు సున్నితముగా నుండును. ఖనిజములలోని అణువులకన్న కాయగూరలలోని అణువులు సున్నితముగాను, ప్రతిభావంతముగాను ఉండును. అట్లనే జంతువులలోని అణువులకన్న మానవులలోని అణువులు మరీ సున్నితముగా నుండును. భూమిలోని సేంద్రియ లోహలవణములు వృక్షసంపదకు ఆహారపదార్థము నొసంగును, వృక్షసంపద జంతువులకు మానవులకును ఆహారపదార్థము నొసంగును. చెట్ల ఆకులను, కాయలను తిని జంతువులును మానవులును జీవించుదురు. ఇట్లు క్రమప్రకారముగా ఆహార పదార్థములు తయారగును. గనుక భూమి నుండి త్రవ్విన ఖనిజములతో తయారుచేయబడిన మందులు సృష్టి క్రమమునకు వ్యతిరేకముగా నున్నవి.

బహుశః ప్రకృతి ప్రత్యేకముగా వేటికి వాటిని వర్గీకరణముచేసి ఒకవర్గమునకు ఉపయోగించు పదార్థములు మరొకవర్గమునకు అనుపయోగమగును. గనుక వాటిని జీర్ణము చేసుకొనుటకు గాని, హరించుటకు గాని, అనుకూలమగు వసతులను యేర్పరచలేదు. ఖనిజములు కూడా (మందులుగా) మానవుల ఉపయోగమునకై ప్రకృతి నిర్దేశించినయెడల అవి జీర్ణమగుటకును, హరింపబడుటకును అనుకూలమగు వసతులను యేర్పరచెడిది. మానవులేగాక జంతువులును యీ ఖనిజములతో తయారుచేసిన మందులను జీర్ణ చుకొనలేవు. హరించనూ లేవు, సజీవమైన రక్తముతోను, నరములతోను,

కందరములతోను, నిండిన మానవదేహములో, ఖనిజములతో తయారుచేసిన మందులు సారూప్యమును పొందవు.

బయటకు పోవు గనుక అంతరవయవములలో పేరుకొనును. పేరుకొనును గనుక కనీనికలో ఆయాభాగములలో కనబడును. ఒక్కొక్క ఖనిజమునకును అంతరవయవమునకును అనురాగమున్నది. ఈ ఖనిజము అంతరవయవములో చేరి ఊరుకొనదు గనుక అచ్చట ఉద్రేకమును కలుగచేయును. ఇవే దేహములోని విషములు. ఇట్లు అంతరవయవములలో పేరుకొనిన మందుల వలననే దాదాపుగా అన్ని కాలికరోగములు వచ్చుచున్నవి.

మంత్రశాస్త్రజ్ఞులు, భౌతికమనునది లేదనియు, భౌతిక దేహమునకు వచ్చురోగము మనస్సుయొక్క ఒక అవస్థ మాత్రమేననియు, దేహము క్షణభంగురమనియు, వాదింతురు. వారి వాదమునకును కనీనికా నిదానమునకును యేమైనా సామరస్యముగలదేమో విచారిద్దాము. రోగము వలన దేహములోని అంతరవయవములలో మార్పేమీ కలుగనియెడల రోగము వచ్చినప్పుడు కనీనికలోని రంగులోను, సాంద్రతలోను మార్పుల కలుగును, రోగము ఉన్నదని అనుకుంటే ఉన్నదనియు, లేదనుకుంటే లేదనియు మంత్రశాస్త్రజ్ఞులు చెప్పుమాటలకు అర్థములేదు. రోగము వచ్చినప్పుడు, ప్రత్యక్షముగా కనీనికలో కనుపడు మార్పులను, వేరేయెట్లు భావించాలో అర్థమగుట లేదు. రోగము వచ్చినప్పుడు కనీనికరంగులోను, సాంద్రతలోను మార్పుకలుగును అను విషయము బయట పడినందుకును మంత్రశాస్త్రజ్ఞులు యేమి చెప్పినను చెల్లుబడి అయినది. వీరు చెప్పుమాటలే నిజమైనయెడల రోగము కలుగచేయు భగవంతునకు మతిలేకుండా పోవలయును. ఒకప్పుడు ఆరోగ్యముగాను, ఆనందముగాను ఉండుటకును మరొకప్పుడు రోగముతో బాధపడుటను కలుగచేసిన భగవంతునికి బుద్ధి లేకుండా పోయెను.

ఒక సంవత్సరము క్రితము జరిగిన కథను చెప్పుతాను. జబ్బు చేసినదని తెలిసి ఒక పెద్దమనిషిని చూడబోయినాను. ఆ పెద్దమనిషికి ప్రకృతి వైద్యమందు అభిమానమున్నది. దీనితోడు మంత్రశాస్త్రమునందును అచంచలమైన విశ్వాసము గలదు. నేను ఆ పెద్దమనిషితో మాటలాడు సమయమందే యీ పెద్దమనిషిని చూచుటకు మంత్రశాస్త్రప్రవీణుడగు మతప్రచారకుడు వచ్చినాడు. మా యిద్దరకును యీ క్రింది సంభాషణ జరిగినది.

నేను—మీకు మంత్రశాస్త్రములో ప్రవేశమున్నదా?

మంత్రశాస్త్రజ్ఞుడు—ఉన్నది.

నేను—ఎట్లు కలిగినది.

మం—చెప్పుతాను వినండి. ఇరువది సంవత్సరముల నుండీ నాకీ శాస్త్రములో ప్రవేశము గలదు. అంతక్రితము నాకు సన్నిపాతజ్వరము వచ్చినది. చుట్టుపక్కల ఉన్న మందువైద్యులందరు వారి సంచికట్టులోని మందుల నన్నిటినీ పోశారు. క్వైనా ముఖ్యముగా వాడినారు, ఎంతపోసినా యేమీ ఉపయోగము లేకపోయినది. బ్రతకనని అందరూ ఆశలు వదిలారు. వరొక మార్గమేమీ లేక బైబిలు చేతపట్టాను. బైబిలులోని వాక్యములు చదువుటతో నా ఉత్సాహము సంతోషము అధికమైనాయి. మందులలోని నమ్మకము పోయినది. (మందులన్నీ మానుట బైబిలు వాక్యములనే ప్రధానముగా నమ్మి ఆ వాక్యములనే మననము చేయుటతో రోగము తిరుగుముఖము పట్టింది. మందులతో అణచిపెట్టలేదు గాన ప్రకృతి రోగపదార్థమును నిరాటంకముగా బయటకు పంపినది. రోగము నయమైనది) అప్పటినుండీ నా జీవితమును మంత్రశాస్త్ర (బైబిలు) మత ప్రచారమునకే వినియోగించుచున్నాను. నిజముగా ఆ భగవంతుడే నన్ను రోగవిముక్తుని చేసినాడు. ఈ యిరువది సంవత్సరములనుండీ చాలా మతప్రచారము చేసినాను. చాలామంది రోగముల కుదిర్చాను.

నేను—భగవంతుడు నా రోగమును నయముచేసినాడనుటకన్న మీలోని శక్తియే మిమ్ముల రోగవిముక్తుని చేసినదనుట యుక్తము.

మం—నాకా మాటలో నమ్మకములేదు.

నేను—(కనీనికను చూచి) మీకు చెవులు గింగురుమంటున్నదిగా తలనొప్పి ఉంటుంది కాదూ. వీటికి తోడు గొంతులో నొసజ ఉంటుంది.

మం—మీరు చెప్పినవన్నీ నిజమేను.. ....
ఇరువది సంవత్సరములనుండీ మతప్రచారము చేయుట చేత మిగిలిన బాధలన్నీ పోయినాయి గాని యీ నొప్పులు అట్లనే నిలిచిపోయినాయి. పోవునట్లు లేదు.

ఇట్లు చెప్పుకొనేవారిని చాలామందిని చూచినాను.

రోగప్రదారము బయటకు పోయినందువలన ఆరోగ్యము కలుగుననియు, ప్రతిరోగము దేహమును శుద్ధిచేయుటకే వచ్చుననియు వీరు తెలుసుకొనలేరు. క్రిమైనను బయటకు పోవంతవరకును గొంతులోని నొప పోదని వీరు తెలుసుకోలేరు. ఇరువది సంవత్సరములనుండీ వీరు చేసిన మత ప్రచారములోని నమ్మకముతో తన రోగమున్న నయము చేసికొనుటకన్న నాలుగు నెలల పాటు ప్రకృతివైద్యము చేసినట్లయితే వీరిబాధలన్నీ (తలనొప్పి, గొంతులోని నొప, చెవులుగింగురుమనుట) తగ్గిపోయేవి. శేషకాలమన్న బాగా ఆరోగ్యముగా ఉండేవారు.

ఈ కథవలన తేలిన సారాంశమేమంటే తన్ను తాను నమ్ముకొన్నవానికే భగవంతుడును సాయము చేస్తాడు. తన్ను తానే నమ్మలేనివానికి భగవంతుడు యేమియు సాయము చేయడు. ఎంతమత ప్రచారము చేసినను యీ బాధలన్నీ అట్లనే నిలిచిపోవును.

ప్రకృతి ధర్మపరిషత్తు సత్యనారాయణపురం - బెజవాడ

కల్తీలేని అసలు ప్రకృతి వైద్యము

పంచభూతముల చికిత్స యిచట లభించును.

రోగము - శారీరకము - మానసికము అని రెండు భాగములు

ఒక భాగమునకు చికిత్సచేసి రెండవ భాగమును వదలిన లాభములేదు.

ఆయా శాస్త్రములందు ఆరితేరిన నిపుణులచే ఇచట రెండు భాగములకును వైద్యము చేయబడును. ప్రకృతి ధర్మవేత్త ప్రకృతి వైద్యాచార్య డాక్టరు పుచ్చా వెంకటాద్రియ్యగారు ప్రతినెల 15, 30 తేదీలందు మా ఆశ్రమమునందుండి రోగులకు సలహా నొసంగెదరు. ఇతర సమయములందు అవసరమునుబట్టి వచ్చుచుందురు.

రోగము వచ్చినపుడు కుదుర్చుకొనుటకు, రోగము లేనపుడు రాకుండా చూచుకొనుటకు సలహా నొసంగబడును.

ప్రకృతి శర్మ, మేనేజరు.

శ్రీ రామకృష్ణ ప్రకృతి చికిత్సాలయము

మునులతోట, రేపల్లెతాలూకా, గుంటూరుజిల్లా.

ఇచ్చట ఔషధములు, ఆపరేషనులు, ఇంజక్షనులతో నిమిత్తము లేకుండ యోగ వ్యాయామ వివిధ ప్రకృతి చికిత్సా విధానములచే కుష్ఠు, బొల్లి, ఉబ్బసము, క్షయ, మూర్ఛలు, పిచ్చి, వంధ్యాత్వము మరియు సుఖవ్యాధి మొదలగు మానవులకు సంక్రమించు సమస్తవిధము లగు శారీరిక మానసికము లగు రుగ్మతలు నివారింపబడును. మరియు స్థూల దేహులు సన్ననివారుగను, దుర్బలశరీరులు బలిష్ఠులుగను, అందవికారులు సౌందర్యవంతులుగను చేయబడుదురు. స్త్రీలకు మాత్రము ఉచితముగా చికిత్సచేయబడును. వివరములు కోరువారు 0-6-0 పోష్టుబిళ్ళలు పంపించినచో "ప్రకృతి వైద్య" మను గ్రంథము పంపబడును.

ప్రకృతి చికిత్సాలయము, భీమవరము. (ప. గోదావరి జిల్లా)

ఇచట సమస్త వ్యాధులును వివిధ ప్రకృతి చికిత్సల సహాయముచే నివారింపబడును. చికిత్సాలయమునందు రోగులు నివసించుటకు మంచి వసతులు గలవు.

ప్రధాన చికిత్సకులు:— ప్రఖ్యాతి గాంచిన డాక్టరు వేగిరాజు కృష్ణంరాజుగారు వైద్యసహాయము పొందదలచినవారు వారి వ్యాధివివరములతో రిప్లైకవరు పెట్టి పై చిరునామాకు వ్రాయవలెను.

అంటువ్యాధులు

డా॥ పువ్వాడ పేరాజుగారు

(అక్టోబరు నెల సంచిక తరువాయి)

జ్వరము వచ్చిన వెంటనే చికిత్స జరుగక యీ వ్యాధి కుండలు చర్మగతములు గాక లోలోన నశించి ప్రాణాపాయస్థితికివచ్చు స్థితియందు గూడ శరీరమునందు జవసత్వములు (Vitality) గలవారికి చికిత్సవలన ఉపకారము గలుగవచ్చును. కొద్దిపొక్కులు మాత్రమే గనబడి మిగిలినవి రాక శరీరమందణగి యుండుటచే మంటపైకి రాని కొలిమిలోని వేడివలె శరీరములోని వేడి లోపలి అవయవములకు [illegible] జేయుచుండును. ఇట్టి స్థితిలో [illegible] యొక విధమున శరీరము చమర్చునట్లు చేయవలెను. సాధనము లేనప్పుడు వెంటనే యావిరిపట్టించి కటిస్నానము చేయించి తిరిగి యావిరి పట్టించి తిరిగి కటిస్నానము చేయించుటచే చర్మము మృదువై లోలోన [illegible] చున్న విషము చర్మగతమై ప్రాణాపాయము తప్పును. పిమ్మట ఉపశమన స్నానములచే రోగి ఆరోగ్యము గలుగును. మిక్కిలి యుక్కగా నుండు గాలి లేక తహతహపడుచుండు వేసవి కాలపు రాత్రియందు వేపాకులు కూడుకొని వర్షించిన పిదప [illegible] వాయువులు రేని సాయంత్రమునకు పోయినిగూర్చినట్లు యీ చికిత్సలచే ఉష్ణమును శీతమును ఒకదాని వెంట నొకదానిని ప్రయోగించుటచే శరీరమునకు [illegible] గలిగ [illegible] స్థితిని దాటగలదు.

[illegible] వ్యాధులు రోగికి సంక్రమించి చర్మముపై [illegible]ముగ కుండలు గలిగినపుడు గూడ నొక్కొక్కటి [illegible] మేన్నదును. ఏలనన కుండమూపమున [illegible] రోగ [illegible] సంచరించుట [illegible] పైన [illegible] వ్యాపించినపుడు [illegible] దలి యింద్రియము [illegible] కట్టు [illegible] చెవులు [illegible] కారణమగును. అట్టి [illegible] తలకు మాత్రమే మావిరిపట్టి చన్నీట [illegible] సంభవించును.

[illegible] రోగము వలన [illegible] కలుగు [illegible] తెలిసికొని [illegible] చే [illegible] తోచినను [illegible] చికిత్సచే [illegible] తెలియ [illegible] వలన [illegible] చికిత్సచే [illegible] అంటువ్యాధివచ్చిన వారిని

యితరులకు కనబర్చకుండ వేరుపరచి వారికర్మమునకు విడచుట చాల దుర్మార్గము. మన శరీరము లన్యపదార్థముచే నిండియుండకపోయిన రోగిని సమీపించుటకు భయపడ నక్కరలేదు. ఒకవేళ అంతస్స్వచ్ఛముగ నుండక పోయినను ఒకలింగస్నానముతో మనశరీరమందు ప్రవేశించుచున్న దుర్వాయు దుర్గంధపదార్థమును తత్సంబంధమైన సూక్ష్మజీవులును వెలువడును. కుండలు చితికి పూర్తిగ పక్కుకట్టు లోపున, దురద విశేషముగ నుండును. ఆ దురద కాగలేక రోగి గోకి కుండలను పుళ్ళుగ జేయును. రసి కారుచుండుట, ప్రక్కబట్టల కంటుకొనుట, రటస్సించును. బాధఅధికమగును. అట్టి స్థితిలో గూడ అవిరిపట్టి తడిగుడ్డ కప్పుటచేలను, మట్టిపట్టీలవలనను, ఉపశమనస్నానములవలనను, అట్టి దురదలు పోవును. అంతేగాని మూఢపద్ధతుల ననుసరించి చేతులు మంచమునకు కట్టివేయుట తగనిపని. ఏస్థితియందైనను ఉపశమనస్నానములు లాభించును. సూర్యకిరణ చికిత్సకు ఆదిత్య పేటిక యుండినను విశేష లాభముండును. చెమట పోయించుటచే అపాయము దాటిపోవును. ఇక జ్వరము వచ్చినదాది రోగి గదిలోనికిని ఆ నుండి యితరులకును సూక్ష్మజీవులు సంచరించునని గాలిని శుభ్రపరచుచున్న ట్లూహించి చేయు క్రియలవల్లయు ఉపకార హేతువులుగాక అపకారమునే చేయును. కార్బాలిక్ ఆసిడ్ కలిపిన నీటినిగాని ఫినాయిలు కలిసిన నీటినిగాని చల్లుటచే గాలి దుర్గంధయుక్తమై రోగికి కావలసిన ప్రాణవాయువు లభించదు. ప్రాణవాయువు వలనే జీవంను [illegible] అది దొరికినను [illegible] తప్పనక్కరలేదు, ఇక సువాసన [illegible], గంధ [illegible]ములయొక్కయు, సాంబ్రాణి [illegible]ములయొక్కయు ధూపములు గాలిని బాగుచేయ లేవు [illegible], దుష్ట[illegible]ముల [illegible] లోపల [illegible] బోనియక [illegible] (ముక్కు[illegible])యమునకు అలవాటు [illegible] ప్రవేశపెట్టును. [illegible] వలన దుష్ఫలితములు గలుగును. గాన వీనితో [illegible]. రోగికి హాయిగా నుండునట్లు కిటికీలను తెరచి మంచి గాలిని ప్రవేశపెట్టవలెను. మంచిగాలిలో రోగికి [illegible] వాతావరణమునందలి యుష్ణముచే [illegible]ంచును. గాన భయపడనక్కరలేదు. రోగియొక్క ప్రక్కబట్టలు తరుచుమార్చి చల్లనిచాకలి తెచ్చిన ప్రక్కబట్టలు వేయుచుండవలెను. తీసినప్రక్కబట్టలను బాగుగ

నుడకబెట్టి ఆరవేయించవలెను. రసి కారుచుండు అరటియాకులవంటి పెద్ద ఆకులమీద మంచిదే. గదియందలి గాలిని బాగు చేయుటకుగాను అప్పుడప్పుడు ఆగదియందు ఇనుప పెనమునందు ఇసుకవేసి వేయించినయెడల గాలి బాగుండును. వేపరొట్టచే విసరుటవలన కూడ గాలి బాగుపడును. గుగ్గిలం పొగ వేయుటవలన దేహము చమర్చునని అట్టి యాచారము గల్పించిరేమో చెప్పజాలను. ఆవిరి, ఆతపస్నానములంత ఉపకారము ఈ పొగచే జరుగదు.

కుండలు మాడుగట్టి పక్కులురాలిపోయిన పిమ్మట గూడ లోపలిపుళ్ళు పూర్తిగ మానుటకు కొంత కాలము పట్టును, గాన వెంటనే ఆరోగ్యస్నానము చేయించ రాదు. పత్యమునుగూర్చి కొంత చెప్పవలసి యున్నది. జ్వరము వచ్చినదాది కుండలు చితుకువరకు లంకణము ఎట్లు ఆవశ్యకమో పిమ్మట ఆరోగ్యస్నానము వరకును అవిదాహి పత్యమును తేలికగా జీర్ణమగునవి, కారపు పొడియు, పాతబియ్యపు అన్నమును, వేపుడు కూరలును గావు. తెలకపిండి, నూని, పాతచింతకాయపచ్చడిగావు.

ఇవి మందువైద్యమునందు రోగియొక్క జీర్ణకోశమును అవయవపటుత్వమును నశించినపుడే పత్యములు గాన చక్కని రసయుక్తమైన ఫలములు, పండి వార్చిన, ఉప్పు కారములు చేర్చని కూరగాయలు. ఆసంవత్సరపు ధాన్యమును దంచిన తవుడుగల చేబియ్యమును సరియగు పత్యములగును. శరీరమందలి రోగి పదార్థ విమోచనముచే వానిని స్వస్థానమునుండి గెంటివేసిన శరీరము నశించును గాన అవి తిరిగి స్థితిస్థాపకశక్తి గలిగి ద్విగుణీకృత బలముతో పనిచేయుచుండుటచే ఆకలి యెక్కువగును. అంతవరకు శరీరమునందుగల సర్వబాధలునుపోయి ఉత్సాహము గలుగును. అయినను ఇట్టిస్థితియందు [illegible]హారమును తెలకపిండివంటి [illegible] సేసి కొనుటచే జీర్ణకోశము [illegible] రోగము [illegible] భుజించి ఆకలి బాధ [illegible] రోజులలో ఆకలి [illegible] వాడు పూర్ణ రోగ్య[illegible] వివేకవంతుల [illegible] "[illegible] స్సుఖినో భవంతు" అని ప్రార్థించుచున్నాను.

కర్నూలుజిల్లా ప్రకృతి చికిత్సాలయ ప్రారంభోత్సవము, ఆళ్లగడ్డ — ది 29-10-44.

(చెలసాని కృష్ణారావు)

చికిత్సాలయ ప్రారంభోత్సవము సాయంకాలము 4 గంటలకు అతివైభవముగా డా॥ శ్రీ పుచ్చా వెంకట్రామయ్యగారి అధ్యక్షతను జరిగినది.

గలివి చినరామయ్యగారి ఇంటివద్దనుండి ఉత్సవము బ్యాండుమేళంతో బయలుదేరి ఊరి వెలుపల పడమటవైపున ఏటిఒడ్డున నిర్మించిన చికిత్సాలయము వరకు తీసికొని రాబడెను. ఉత్సవములో జిల్లాలోని పెద్దలు, ఉద్యోగులు, వర్తకశ్రేష్ఠులు పాల్గొనిరి.

సభ శ్రీ చలసాని కృష్ణారావుగారి ప్రార్థనతో ప్రారంభమైనది. చికిత్సాలయ కార్యదర్శి చెలసాని కృష్ణారావుగారు సభ్యులకు స్వాగతవచనములు చెప్పిరి. అగ్రాసనాధిపత్యం వహించిన శ్రీ పుచ్చావారు సభకు ప్రారంభోపన్యాస మొసగిరి. శ్రీ రొయ్యలమూడి ఎల్లయ్యగారు చికిత్సాలయ ప్రారంభము సలిపిరి. వారు తమ ఉపన్యాసములో ఈ చికిత్స యొక్క ప్రాభవమును విశదీకరించిరి. జిల్లాలో ఈచికిత్సయొక్క అవుసరమును తెలిపిరి.

గ్రంధే నరసయ్య శ్రేష్ఠిగారు చికిత్సాలయములో నిర్మించిన భవనమునకు శ్రీ శంకరానందస్వామిగారు శంఖుస్థాపన చేసిరి. స్వామిగారు తమ ఉపన్యాసములో దానము యొక్క మాహాత్మ్యమును గురించి చెప్పిరి. ఆరోగ్యదానము చేయదలచిన ఇట్టి సంస్థకు సహాయముచేయుచున్న శ్రీ నరసయ్య శ్రేష్ఠి గారిని కొనియాడిరి.

శ్రీ మల్లిఖార్జునశాస్త్రిగారు ప్రకృతి చికిత్సను గురించి విపులంగా ఉపన్యసించిరి.

అధ్యక్షులు దాదాపు 2½ గంటలసేపు ప్రకృతి చికిత్సను గురించి గంభీరోపన్యాసమొసగి సభికులకు ఆరోగ్యానికి సంబంధించి అనేక విషయాలను విపులముగా చెప్పిరి. సభానంతరము శ్రీ రామసుబ్బయ్యగారు వీణా గానముతో సభికుల మనస్సులను ఆహ్లాదపరచిరి

Printed by Mr. I. V. Ratnam, M. Sc., at the Andhra Grandhalaya Press, and Edited & Published By Dr. P. VENKATRAMAYYA PRAKRITI OFFICE, BEZWADA.